గ్రూప్-1 అభ్యర్థులకు న్యాయం చేయాలి



కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ వద్ద బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ నాయకులు

హైదర్‌నగర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందుకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని జెఎన్‌టీయూ యూనివర్సిటీ మెయిన్‌గేటు వద్ద గురువారం బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు కార్యక్రమానికి హాజరై బీఆర్ఎస్వీ నాయకులకు సంఘీభావం తెలిపారు. సమాచారం అందుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు వర్సిటీ వద్దకు చేరుకుని ఆందోళన చేస్తున్న నాయకులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి సతీష్‌రావు మాట్లాడుతూ, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రశ్నించే వారిని అరెస్టు చేయడం కాదు.. ముందు జీవో 29ను రద్దు చేసి, జీవో 55ను అమలు చేయాలన్నారు. హైకోర్టు చెప్పిన విధంగా అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టీజీపీఎస్సీ చైర్మన్, కమిషనర్ అధికారులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తూనే ఉంటామన్నారు.

క్యాబ్ డ్రైవర్ కోసం గాలింపు

బాలానగర్, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): బుధవారం రూ. 25లక్షల సిటీ యూనియన్ బ్యాంకు డబ్బుతో ఉడాయించిన క్యాబ్ డ్రైవర్ కోసం పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుడిని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. బ్యాంకు డబ్బు పెట్టెతో పారిపోయిన క్యాబ్ డ్రైవర్ సిటీలోనే ఉండవచ్చునని ఆ కోణంలో వేట ప్రారంభించారు. త్వరలో నిందితుడిని పట్టుకుని డబ్బు స్వాధీనం చేసుకుంటామని పోలీసులు సిటీ యూనియన్ బ్యాంకు అధికారులకు హామీ ఇచ్చిన నేపథ్యంతో సీసీఎస్, ఎస్‌వోటీ, క్రైం పోలీసులు గాలిస్తున్నట్లు సమాచారం.

ఇంజనీరింగ్ కళాశాలలో టెక్నికల్ స్కిల్లింగ్



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు

హైదర్‌నగర్, సెప్టెంబరు11 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్‌లోని రిషి ఎంఎస్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశాలలో సోనాట సీఎస్ఆర్ టెక్నికల్ స్కిల్లింగ్ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో సోనాట ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లిమిటెడ్, సెన్‌ట్యామ్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించే ఈ శిక్షణలో 390 గంటల ఉచిత శిక్షణలో డేటా అనలిటిక్స్, ఎంఎస్ డూనమిక్స్, సర్టిఫికేషన్లు, ప్లేస్‌మెంట్ కల్పిస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు సన, డా.అర్చన, లక్ష్మీ, జలందర్, రిషిగ్రూప్ కార్యదర్శి రాజశ్రీతో పాటు పలువురు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక సుందరీకరణ పనులను సకాలంలో పూర్తి చేయండి : కార్పొరేటర్



ఫిరోజ్‌గూడ శ్మశాన వాటిన సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డితో డివిజన్ ఏఈ ఆశ, బీఆర్ఎస్ నాయకులు

బాలానగర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ ఫిరోజ్‌గూడా శ్మశాన వాటికలో చేపడుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శ్మశాన వాటికలో జరుగుతున్న మౌలిక వసతులు, సుందరీకరణ పనులను సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు, సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డివిజన్ ఏఈ ఆశ, వర్క్ ఇనిస్పెక్టర్ రాములు, బీఆర్ఎస్ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, కృష్ణమూర్తి, ఎడ్ల ప్రభాకర్, కవిత కార్పొరేటర్ వెంట ఉన్నారు.



కమ్యూనిటీ హాలు పనులను ప్రారంభించి పరిశీలిస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

కమ్యూనిటీ హాలు పనులు ప్రారంభం

ఫతేనగర్, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులన్నింటిని పూర్తిచేయిస్తానని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని శాస్త్రీనగర్‌లో రూ. 30లక్షలతో చేపట్టిన కమ్యూనిటీ హాలు మరమ్మతు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారాలతో కమ్యూనిటీ హాలు పనుల నిమిత్తం నిధులు మంజూరు చేయించుకుని కమ్యూనిటీ హాలును మౌలిక వసతులతో మరింత సుందరంగా తీర్చి దిద్దుతున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రాములు, నాయకులు శివశంకర్‌గౌడ్, సాగర్, కృష్ణ, బద్రిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

28న భరత్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు

- నేడు ప్యానెల్ సభ్యుల పేర్లు వెల్లడి

ఫతేనగర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ భరత్‌నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహణకు కసరత్తు మొదలైంది. ఈ నెల 28న సీక్రెట్ బ్యాలెట్ పద్ధతి ద్వారా భరత్‌నగర్ కాలనీ వాకర్స్ పార్కులోని కమ్యూనిటీ హాలులో ఈ ఎన్నికను చేపట్టనున్నారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, జనరల్ సెక్రెటరీ, కోశాధికారి మొదలైన తొమ్మిది మంది కీలక సభ్యుల కోసం ఈ ఎన్నిక నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వివరించారు. ఇప్పటికే భరత్ నగర్ కాలనీ వాసుల కోసం సభ్యత్వ నమోదు, ఐడీ కార్డుల పంపిణీ పూర్తి చేసినట్లు వారు వెల్లడించారు. ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 7 వరకు నామినేషన్ల స్వీకరణ 8న ఉపసంహరణ ప్రక్రియ పూర్తయ్యిందని శుక్రవారం బరిలో నిలిచే వారి పేర్లను ప్రకటించనున్నట్లు స్పష్టం చేశారు.



బేగంపేటలో మహిళలకు కుట్టుమిషన్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ సురభివాణి, కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి

మహిళలు స్వయం శక్తితో ఎదగాలి

బేగంపేటలో 100 కుట్టుమిషన్లు అందజేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడేలా స్వయంశక్తితో ఎదగాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం బేగంపేటలోని మాతాజీనగర్‌లో ఎమ్మెల్సీ సురభివాణితో కలిసి 100 కుట్టుమిషన్‌లు మహిళలకు పంపిణీచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, కూకట్‌పల్లి నియోజకవర్గంలో మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న సదుద్దేశంతో మహిళలకు శిక్షణ ఇప్పించి తమ సొంత నిధులతో వారికి కుట్టుమిషన్‌లు అందజేస్తున్నామన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో మహిళలకు రెండువేలకు పైగా కుట్టు మిషన్‌లు అందించినట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వారికి ఎందులో నైపుణ్యత ఉందో అందులో పట్టు సాధించాలని సూచించారు. ఇప్పుడు ఉన్న సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు పోటీపడుతున్నారని అన్ని రంగాలలో వారు రాణిస్తున్నారని తెలిపారు. సహకారం అందిస్తున్న ఖార్డ్ సంస్థ అధినేత సుమన్ మంజులత దంపతులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి, డివిజన్ నాయకులు సురేశ్ యాదవ్, నరేశ్, సునీత, గంగారం తదితరులు పాల్గొన్నారు. కూకట్‌పల్లిలో పుట్టగొడుగుల వెలుస్తున్న ప్రైవేట్ హాస్టల్స్‌ను నియంత్రిచాలని జోనల్ కమిషనర్‌కు లేఖ రాసిన ఎమ్మెల్యే మాధవరం

కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఇప్పటికే 2వేల పైచిలుకు ప్రైవేట్ హాస్టల్‌లు ఒక్క కేపీహెచ్‌పీ పరిధిలోనే ఉన్నాయని, నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా వెలుస్తున్న హాస్టళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కృష్ణారావు కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు లేఖ రాశారు. 200, 300 గజాల స్థలాల్లో ఏకంగా 5 నుంచి 6కు పైగా అంతస్థులు నిర్మిస్తున్నారని వాటినే ప్రైవేట్ హాస్టల్స్‌కు కిరాయి ఇస్తున్నారని లేఖలో తెలిపారు. అదే కాలనీలో ఏళ్లుగా నివసిస్తున్న ప్రజలకు తీవ్ర ఇబ్బందు లు ఎదురవుతున్నాయని, రోడ్లపైన ఎక్కడ పడితే అక్కడ వాహనాలను నిలుపుతుం డడంతో కాలనీవాసులు నరకయాతన పడుతున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారు లు అవినీతికి పాల్పడుతూ నిబంధనలకు విరుద్ధంగా భవనాలను నిర్మించినా వాటిని పట్టించుకోవడంలేదన్నారు. ఏమైన ప్రమాదాలు, అనుకోని సంఘటనలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ప్రైవేట్ హాస్టల్స్‌పై ఇప్పటికైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్‌ను ఎమ్మెల్యే కోరారు.

సీఎంఆర్ఎఫ్ అందజేత

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఓల్డ్ బోయినపల్లి డివిజన్‌కు చెందిన నారుజు ప్రణతి తండ్రి స్రవంతికి సీఎంఆర్ఎఫ్ నుంచి మజూరైన రూ2లక్షలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా వారికి అందజేశారు.

కూకట్‌పల్లి డివిజన్ అభివృద్ధే ధ్యేయం

కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు

కూకట్‌పల్లి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డివిజన్‌ను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు అన్నారు. గురువారం కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్, మైత్రినగర్, రామయ్యనగర్, శేషాద్రినగర్‌లలో రూ.కోటి 20లక్షలతో నిర్మించే అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ హయాంలోనే కూకట్‌పల్లి డివిజన్‌లో 80శాతానికి పైగా సీసీరోడ్లు, యూజీడీలు పూర్తిచేశామన్నారు. మిగిలిన పనులు కూడా త్వరితగతిన పూర్తిచేస్తామని కాలనీవాసులకు తెలిపారు. కాంగ్రెస్ హయాంలో పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. కూకట్‌పల్లి డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంతోష్, కార్యదర్శి ప్రభాకర్, ఎస్సీసెల్ నాయకుడు బోట్టు విష్ణు, జావిద్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు



రేణు అగర్వాల్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బండి రమేష్

లా అండ్ ఆర్డర్ ఏమైంది?

ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక లా అండ్ ఆర్డర్ ఏమైందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ మేరకు గురువారం స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్స్‌లో రేణు అగర్వాల్ హత్యను తీవ్రంగా ఖండించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. సహస్ర హత్య, కేపీహెచ్‌బీలో వృద్ధ దంపతులను కట్టేసి బంగారు నగలు దోచుకెళ్లడం, తాజాగా రేణు అగర్వాల్ హత్య ఏం జరుగుతోంది. హోం శాఖను సీఎం దగ్గర ఉంచుకొని కూడా ఏం ప్రయోజనం అని ఆయన అడిగారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ కూడా రేణు అగర్వాల్ కుటుంబ సభ్యులను పరామర్శించి, నిందితులను కఠినంగా శిక్షించేలా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. నమ్మకంతో ఉపాధి ఇస్తే ఆ ఇంటి యజమానురాలిని డబ్బు కోసం చంపేయడం బాధేస్తుందన్నారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ప్రభుత్వం రాజీ పడదని తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని బండి రమేష్ సూచించారు.

గుడిలో చోరీ, వెండి కిరీటం తస్కరణ

అల్లాపూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని తులసి నగర్ శ్రీ కనకదుర్గ పోచమ్మ సమేత హనుమాన్ ఆలయంలో బుధవారం అర్థరాత్రి దాటాక (తెల్లవారితే గురువారం) చోరీ జరిగింది. అల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటనలో స్థానికులు, పోలీసులు, ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ప్రకారం.. ఆలయ పూజారి గట్టు రంగాచార్యులు బుధవారం రాత్రి 7.30కు తన పూజాది విధులు నిర్వహించుకుని గుడికి తాళం వేసి ఇంటికెళ్లారు. మరుసటి రోజు గురువారం ఉదయం గుడి తెరచి చూడగా ఆలయంలోని ఆంజనేయ స్వామి వెండి కిరీటం (దాదాపు 250 గ్రాముల బరువు) రెండు రాగి శఠగోపురాలు (200 గ్రాముల బరువు గలవి) కనిపించలేదని, తాను గుడి తలుపులు మూసి ఇంటికి వెళ్లిన తరువాత గుర్తు తెలియని వ్యక్తులెవరో గుడిలోకి ప్రవేశించి ఆభరణాలు, వస్తువులు దొంగిలించారని ఫిర్యాదు చేశారు. ఆలయ ప్రాంగణం సమీపంలోని సీసీటీవి ఫుటేజీ చూడగా బుధావారం రాత్రి రెండు గంటల పద కొండు నిమిషాలకు ఓ వ్యక్తి ఆలయంలోకి ప్రవేశించినట్టు గుర్తించారు. పూజారి ఫిర్యాదు మేరకు అల్లాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారని సీఐ.వెంకటరెడ్డి తెలిపారు.



దొంగతనానికి గురైన స్వామివారి కిరీటం (ఫైల్)



కిరీటాన్ని దోచుకెళ్లాక స్వామి వారి విగ్రహం

కేబుల్ వైర్లను తొలగించిన టీజీఎస్పీడీసీఎల్ సిబ్బంది

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ స్తంభాలకు అడ్డదిడ్డంగా, గుట్టలు గుట్టలుగా ఉన్న కేబుల్ వైర్లను బుధవారం టీజీఎస్పీడీసీఎల్ కేపీహెచ్‌బీ సెక్షన్ ఏఈ విజయ ప్రకాష్ ఆధ్వర్యంలో సిబ్బంది తొలగించారు. 'వైర్లు వేలాడుతున్నాయ్..!' అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికా రులు స్పందించారు. రమ్యగ్రౌండ్ పరిసర ప్రాంతాల్లోని స్తంభాలకు వేలాడుతున్న వైర్లను కత్తిరించారు. వెంటనే వాటిని వాహనంలో వేసి జీహెచ్ఎంసీ డంపింగ్ యార్డుకు తరలించారు. దీంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులతో పాటు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



కత్తిరించిన కేబుల్స్‌ను వాహనంలో వేస్తున్న విద్యుత్ ఉద్యోగులు కార్మికులు



రమ్యగ్రౌండ్ వద్ద కేబుల్ వైర్లను తొలగిస్తున్న టీజీఎస్పీడీసీఎల్ సిబ్బంది

వర్షపు నీటి కాలువ పనులు ప్రారంభం



వర్షపు నీటి కాలువ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ పగుడాల శిరీష

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): వర్షపు నీరు సజావుగా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బాలాజీనగర్ డివిజన్ పరిధి కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-2లో ఈడబ్ల్యూఎస్ గృహాల వద్ద రూ.67లక్షల వ్యయంతో చేపట్టనున్న వరద నీటి కాలువ పనులకు గురువారం కార్పొరేటర్ పగుడాల శిరీషతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయించి, వర్షపు నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమయ్యే దిశగా చూస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు. కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తున్నా మన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు, ప్రభాకర్ గౌడ్, పవన్ కుమార్, మోజేష్, రంగమోహన్, ధనలక్ష్మి, లక్ష్మీరాజ్యం, స్వప్న, దినేష్ తదితరులు ఉన్నారు.

నిరాశ్రయున్ని ఇంటికి పంపిన సీవో

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట రోడ్డులో ఉంటున్న నిరాశ్రయుడు మహేష్ (55)ను గురువారం జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి సర్కిల్ కమ్యూనిటీ ఆర్గనైజర్ (సీవో) పాపన్న గౌడ్ హన్మకొండకు పంపించారు. ప్రాజెక్టు ఆఫీసర్ భోగేశ్వర్లు ఆదేశాల మేరకు సీవో అతడిని జూబ్లీ బస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి హన్మకొండకు వెళ్లే బస్ ఎక్కించి వచ్చాడు. మూడు నెలల క్రితం నగరానికి వచ్చిన మహేష్‌కు ఉపాధి దొరక్క సరైన తిండి తినక బక్కచిక్కిపోయాడు. ఎవరో ఒకరు తిండి పెడితే కడుపు నింపుకొని ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్నాడు. ఈ విషయం సీవో దృష్టికి రావడంతో అతడిని ఆరా తీయగా, తనను ఊరికి పంపిస్తే తన అన్నయ్య కూతురు వద్ద ఉంటానని చెప్పడంతో బస్సు ఎక్కించి పంపించారు. మానవతాదృక్పథంతో నిరాశ్రయుల గురించి తమకు సమాచారం ఇస్తే వారికి ఆశ్రయం కల్పించి యోగక్షేమాలు తెలుసుకొని ప్రభుత్వం తరఫున సహాయ, సహకారాలు అందిస్తామని పీవో భోగేశ్వర్లు తెలిపారు.



మహేష్‌ను బైక్‌పై తీసుకెళ్తున్న సీవో పాపన్న గౌడ్

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 17, వంకాయ 23, బెండకాయ 35, పచ్చి మిర్చి 38, బజ్జి మిర్చి 40, కాకరకాయ 26, బీరకాయ 40, క్యాబేజీ 18, బీన్స్ 48, క్యారెట్ 40, గోబి పువ్వు 30, దొండకాయ 36, చిక్కుడుకాయ 45, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 23, క్యాప్సికం 55, ఆలుగడ్డ 23, కీర 18, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 40, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 22, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 25, ముల్లంగి 6-8, చిలగడ దుంప 45, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 6-8, పచ్చిబఠాణీ 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 105, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 60, లోబా 23, ఆకాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

విద్యుత్తు అధికారుల సమాచారం

మీ కోసం

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : టీజీఎస్పీడీసీఎల్ కూకట్‌పల్లి, కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్ల పరిధిలోని అధికారులు, ఎఫ్‌వోసీ (ఫ్యూజ్ ఆఫ్ కాల్) నంబర్లు. కరెంట్ సరఫరాలో సమస్య ఉంటే వినియోగదారులు 24/7 సంప్రదించాలని అధికారులు చెబుతున్నారు.

కూకట్‌పల్లి సబ్ డివిజన్..	
కూకట్‌పల్లి, ఎఫ్‌వోసీ	8712472717.
ఏఈ, చైతన్య	8712472700.
ఆల్విన్ కాలనీ, ఎఫ్‌వోసీ	8712472715
ఏఈ, పీరు నాయక్	8712472696.
భాగ్యనగర్, ఎఫ్‌వోసీ	8712472715.
ఏఈ , దయానంద్	8712472698.
ప్రసాద్, ఏడీఈ	8712472694.
జేఎల్ జనప్రియ, డీఈ	8712472652.
కేపీహెచ్‌బీ సబ్ డివిజన్	
కేపీహెచ్‌బీ, ఎఫ్‌వోసీ	8712469623.
విజయ ప్రకాష్, ఏఈ	8712469615..
బాలాజీనగర్, ఎఫ్‌వోసీ	8712469625.
భీమాలింగప్ప, ఏఈ	8712469617.
మాణిక్యాలు, ఏడీఈ	8712469612.
రాసూరి శ్యాం కుమార్, డీఈ	8712469611.
చందానగర్ సబ్ డివిజన్	
వసంతనగర్, ఎఫ్‌వోసీ	8712469656.
ఏఈ, వాణి	8712469635.
ఆదినారాయణ, ఏడీఈ	8712469629
యాదగిరి, డీఈ	8712469627.
కొండాపూర్ సబ్ డివిజన్	
అల్లాపూర్, ఎఫ్‌వోసీ	8712469624.
రాకేష్ గౌడ్, ఏఈ	8712469616
కమలాకర్ రెడ్డి, ఏడీఈ	8712469613
రాసూరి శ్యాం కుమార్, డీఈ	8712469611

హైడ్రా కమిషనర్‌తో కార్పొరేటర్ భేటీ



రంగనాథ్‌కు వినతిపత్రం అందజేస్తున్న అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం

అల్లాపూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ గురువారం హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్‌తో సమావేశమై అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సఫ్దర్ నగర్ నాలా విస్తరణ పనులు ప్రారంభించేందుకు సహకరించాలంటూ విన్నవించారు. ఈ సమావేశంలో ఎండి. గౌసుద్దీన్, నాగుల సత్యం పాల్గొన్నారు.



ఇంద్రన్న కాలనీలో తవ్వి వదిలేసిన రోడ్డుపై నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలి: సీపీఐ

నిజాంపేట , సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట కార్పొరేషన్ పరిధిలోని 33వ డివిజన్ ఇంద్రన్న కాలనీలో తవ్వి వదిలేసిన చర్చి రోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. 15 రోజుల క్రితం రోడ్డును తవ్వి వదిలేయడంతో రాకపోకలకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారని బాచుపల్లి మండల సీపీఐ కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ పార్టీ స్థానిక కార్యకర్తలతో కలిసి ఆ రోడ్డుపై గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ రోడ్డు నిర్మాణం కోసం గతంలో మున్సిపాలిటీ నుంచి రూ. 25 లక్షలు కేటాయించారని, అయితే, కాంట్రాక్టర్ మధ్యలోనే నిర్మాణాన్ని ఆపేసి వెళ్లిపోయాడని మున్సిపల్ అధికారులు చెప్తున్నారని అన్నారు. అదే రోడ్డుకు మళ్లీ ఇప్పుడు రూ.10 లక్షలు కేటాయించారని, అయితే, మిగిలిపోయిన సగం రోడ్డుకు కేవలం ప్యాచ్ వర్క్‌లు మాత్రమే చేస్తుండటం మున్సిపల్ అధికారుల చేతివాటం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని ఆయన ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న ఈ రోడ్డును వెంటనే పూర్తి చేయాలని, లేదంటే సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో ఆసి యాదయ్య, సోమకంటి దస్తగిరి, మల్లయ్య, రాము, యాదమ్మ, నర్సింహ, లక్ష్మి పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వివేకానంద్‌కు వినతిపత్రం అందజేస్తున్న సంక్షేమ సంఘం ప్రతినిధులు

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పద్మానగర్ ఫేజ్-12లలో మంజీరా నీటి సరఫరాలో సమస్యను పరిష్కరించాలని సంక్షేమ సంఘం ప్రతినిధులు గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. గత కొంతకాలంగా కాలనీలలో పైప్‌లైన్‌కు మరమ్మతుల కారణంగా నీటి సరఫరాలో సమస్య ఏర్పడుతోందని వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులకు ఫోన్ చేసి తక్షణమే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, కుత్బుల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, నేతలు రమణారెడ్డి, ఐటీ శ్రీనివాస్ పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ వద్ద బీఆర్ఎస్‌వీ, బీఆర్ఎస్ నాయకులు

గ్రూప్-1 అభ్యర్థులకు న్యాయం చేయాలి

హైదర్‌నగర్, సెప్టెంబరు11 (ఆంధ్రజ్యోతి): గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైన నైతిక బాధ్యత వహిస్తూ కమిషన్ చైర్మన్, కమిషనర్ రాజీనామా చేయాలని జేఎన్‌టీయూ యూనివర్సిటీ మెయిన్‌గేటు వద్ద గురువారం బీఆర్ఎస్‌వీ, బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు కార్యక్రమానికి హాజరై బీఆర్ఎస్‌వీ నాయకులకు సంఘీభావం తెలిపారు. సమాచారం అందుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు వర్సిటీ వద్దకు చేరుకుని ఆందోళన చేస్తున్న నాయకులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి సతీష్‌రావు మాట్లాడుతూ, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రశ్నించే వారిని అరెస్టు చేయడం కాదు.. ముందు జీవో 29ను రద్దు చేసి, జీవో 55ను అమలు చేయాలన్నారు. గ్రూప్-1 అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

కబ్జాలకు చెక్!

- ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ అధికారులు నిమగ్నం
- కబ్జాదారుల నుంచి భూముల స్వాధీనం
- అండగా నిలుస్తున్న హైడ్రా
- ఆ భూముల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు

గాజులరామారం, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కబ్జా అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడే పనిలో నిమగ్నమయ్యారు కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు. నియోజకవర్గ పరిధిలో వేల కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూముల్లో కబ్జాదారులు పాగా వేసి, ఆ భూమి తమదే అంటూ కోర్టు ఆర్డర్లు తెచ్చుకొని తిష్ఠ వేశారు. చెరువులను, కుంటలను, ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా కూడా రెవెన్యూ అధికారులకు సపోర్టుగా నిలుస్తోంది. రెవెన్యూ, హైడ్రా అధికారులు కలిసి కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని చుట్టూ ఫెన్సింగ్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని పలు సర్వే నెంబర్లలో కొంత భూమిని ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించడంతో పాటు వాటి పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నారు.

స్వాధీనం చేసుకొని ఫెన్సింగ్ ఏర్పాటు..

ప్రభుత్వ సర్వే నెంబర్ 49లో గాజులరామారం ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూమి 2 వేల గజాల ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే సర్వే నెంబర్ 12లో ఎకరం భూమిని స్వాధీనం చేసుకుని విద్యుత్ అధికారులకు కేటాయించారు. సర్వే నెంబర్ 354లో హైడ్రా అధికారుల సహాయంతో 15 ఎకరాలను స్వాధీనం చేసుకుని బోర్డులను పాతి ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారు. గాజులరామారం గ్రామంలో సర్వే నెంబర్ 346లో ఉన్న 9 ఎకరాలను స్వాధీనం చేసుకుని తెలంగాణ రాజీవ్ గృహకల్పకు అప్పగించారు. అలాగే సర్వే నెంబర్ 342లో ఎకరం భూమిని విద్యుత్ విభాగానికి కేటాయించారు.

నిరంతర నిఘా...

కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు దేవేందర్ నగర్‌లో ఉన్న ప్రభుత్వ భూములపై నిరంతర నిఘా పెట్టి కబ్జా అయిన భూములను కాపాడే పనిలో పడ్డారు. ఇప్పటి వరకు ఏయే సర్వే నెంబర్లలో ఎంత భూమి కబ్జా అయింది, ఎవరెవరు కబ్జా చేశారు, ప్రస్తుతం ఆ భూమి ఎవరి ఆధీనంలో ఉందనే వివరాలను సేకరించి కబ్జాదారులపై చర్యలు తీసుకునే పనిలో పడ్డారు. ఇప్పటికే కబ్జాదారులపై కేసులను నమోదు చేసి రిమాండ్‌కు కూడా తరలించారు. కొంతమంది కబ్జాదారులపై పీడీ యాక్ట్ కేసులను పెట్టే ఆలోచనలో ఉన్నారు.



సర్వే నెంబర్ 346లో ఫెన్సింగ్ వేసిన ప్రభుత్వ భూమి

కబ్జా చేస్తే కఠిన చర్యలు



ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు. ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములున్నాయి, ఎంత కబ్జాకు గురైంది వంటి వివరాలను సేకరించాం. ఇప్పటికే కబ్జాదారులపై చర్యలు తీసుకుని కేసులు నమోదు చేశాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నాం.

- ఖలీమ్, కుత్బుల్లాపూర్ మండల ఆర్ఐ

డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసూబ్

జీడిమెట్ల, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): స్కూల్, క్యాబ్ డ్రైవర్ల సంఘం సర్వసభ్య సమావేశం గురువారం జీడిమెట్ల పారిశ్రామికవాడలోని పొట్లూరి నాగేశ్వరరావు భవన్‌లో జరిగింది. సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశానికి ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ యూసూబ్, జిల్లా కార్యదర్శి ఉమామహేష్ హాజరై మాట్లాడారు. 1920లో ఏఐటీయూసీని స్థాపించారని, అప్పటి నుంచి ఈ రోజు వరకు కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక సంఘం ఏఐటీయూసీ అని ఆయన అన్నారు. నగరంలో క్యాబ్‌తో పాటు స్కూల్, కాలేజీ పిల్లల రవాణా కోసం వాహనాలను నడుపుతున్న డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వారి హక్కుల కోసం పోరాడదామని అన్నారు. అసంఘటిత రంగంలో పని చేస్తున్న ప్రైవేట్, ట్రాన్స్ పోర్టు డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, బోర్డు ద్వారా సంక్షేమ పథకాలను అందజేయాలని, ఇల్లు లేని వారికి ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లకు కనీస వేతనంగా రూ.36 వేలను ఇచ్చే విధంగా ప్రభుత్వం జీవో విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రవీణ్, శ్రీరామ్, శ్రీనివాస్‌చారి, ఉపాధ్య క్షులు గా శ్రీనివాస్, కార్యదర్శిగా మురళీ, సహాయ కార్యదర్శిగా పెంటారెడ్డి, కోశాధికారిగా గోవర్ధన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీనివాస్‌లతో పాటు మరో ఏడుగురిని ఎన్నుకున్నారు.



నూతన కమిటీ సభ్యులతో యూసూబ్

చైన్‌స్నాచర్ల కోసం నాలుగు బృందాలు గాలింపు

- దేవరయాంజల్ సమీపంలో బైక్ వదిలి వెళ్లిన దొంగలు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి) : చైన్‌స్నాచర్స్ కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చైన్‌స్నాచర్స్ రెచ్చిపోయిన సంఘటన తెలిసిందే. నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేకంగా నాలుగు టీమ్‌లను ఏర్పాటు చేశారు. ఎస్ఓటీ, సీసీఎస్ క్రైమ్ పోలీసులు నాలుగు బృందాలుగా విడిపోయి దొంగలు ఎటు పారిపోయారనే కోణంలో సీసీ కెమెరాలను జల్లెడపడుతున్నారు. మొదట ఎన్‌సీఎల్ కాలనీలో బస్టాప్‌లో నిలబడిన ప్రియ అనే మహిళ మెడలోని చైన్‌ను లాక్కెళ్లేందుకు స్నాచర్స్ ప్రయత్నించి విఫలమయ్యారు. అక్కడ నుంచి నేరుగా గుండ్లపోచంపల్లిలోని కేవీ రెడ్డి నగర్‌కు వెళ్లారు. మేరీ ఆస్పత్రి సమీపంలోని సర్వీస్ రోడ్డులో వృద్ధురాలు బాలమణి వాకింగ్ చేస్తుండగా, ఆమె మెడలో ఉన్న 4.5 తులాలు పుస్తెల తాడును దొంగలు లాకెళ్లారు. ఈ ఘటనలపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దొంగలు కోసం గాలిస్తున్నారు. కాగా, పోలీసుల దర్యాప్తులో దొంగలు దేవరయాంజల్ గ్రామం సమీపంలో ఒక ద్విచక్ర వాహనాన్ని వదిలి వెళ్లినట్టు తెలిసింది.



మాణిక్యనగర్ నాలా పక్కన పేరుకున్న చెత్త కుప్పలు

ఈ చెత్తను తొలగించేదెప్పుడో..?

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని మాణిక్యనగర్, అంబేడ్కర్‌నగర్, కేఎంజీ కాలనీ ప్రాంతాలకు చెత్త సేకరణ కోసం స్వచ్ఛ ఆటోలు సక్రమంగా రావడం లేదు. ఈ నేపథ్యంలో కొందరు మాణిక్యనగర్ శివాలయం, నాలా పక్కన చెత్తను తెచ్చి పడేస్తున్నారు. రోజురోజుకూ ఇక్కడ చెత్త కుప్పలుగా పేరుకుపోతోంది. వర్షపు నీటిలో ఈ చెత్త తడిసి కుళ్లిపోవడంతో భరించలేని దుర్వాసన వస్తోందని, అనారోగ్యానికి గురవుతున్నామని స్థానికులు వాపోతున్నారు. స్వచ్ఛ ఆటో సిబ్బంది క్రమం తప్పకుండా ఇళ్లలోని చెత్తను సేకరించడంతో పాటు పారిశుధ్య కార్మికులు మాణిక్యనగర్‌లో పేరుకుపోయిన చెత్తకుప్పలను తొలగించేలా సంబంధిత విభాగం ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

లా అండ్ ఆర్డర్ ఏమైంది?

- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్యే కృష్ణారావు



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక లా అండ్ ఆర్డర్ ఏమైందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ మేరకు గురువారం స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్స్‌లో రేణు అగర్వాల్ హత్యను తీవ్రంగా ఖండించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. సహస్ర హత్య, కేపీహెచ్‌బీలో వృద్ధ దంపతులను కట్టేసి బంగారు నగలు దోచుకెళ్లడం, తాజాగా రేణు అగర్వాల్ హత్య ఏం జరుగుతోంది. హోం శాఖను సీఎం దగ్గర ఉంచుకొని కూడా ఏం ప్రయోజనం అని ఆయన అడిగారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ కూడా రేణు అగర్వాల్ కుటుంబ సభ్యులను పరామర్శించి, నిందితులను కఠినంగా శిక్షించేలా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. నమ్మకంతో ఉపాధి ఇస్తే ఆ ఇంటి యజమానురాలిని డబ్బు కోసం చంపేయడం బాధేస్తుందన్నారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ప్రభుత్వం రాజీ పడదని తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని బండి రమేష్ సూచించారు.

క్యాబ్ డ్రైవర్ కోసం పోలీసుల గాలింపు

బాలానగర్, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): సిటీ యూనియన్ బ్యాంకుకు చెందిన రూ. 25 లక్షలతో బుధవారం ఉడాయించిన క్యాబ్ డ్రైవర్ కోసం పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితుడిని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. నిందితుడు నగరంలో ఉండవ్చనే కోణంలో వేట ప్రారంభించారు. త్వరలో క్యాబ్ డ్రైవర్ ను పట్టుకుని డబ్బు స్వాధీనం చేసుకుంటామని సిటీ యూనియన్ బ్యాంకు అధికారులకు హామీ ఇచ్చిన పోలీసు అధికారులు సీసీఎస్, ఎస్ఓటీ, క్రైం బ్రాంచ్ బృందాలతో గాలిస్తున్నట్లు సమాచారం.

వర్షపు నీటి కాలువ పనులు ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): వర్షపు నీరు సజావుగా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బాలాజీనగర్ డివిజన్ పరిధి కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-2లో ఈడబ్ల్యూఎస్ గృహాల వద్ద రూ.67లక్షల వ్యయంతో చేపట్టనున్న వరద నీటి కాలువ పనులకు గురువారం కార్పొరేటర్ పగుడాల శిరీషతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయించి, వర్షపు నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమయ్యే దిశగా చూస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు. కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తున్నా మన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు, ప్రభాకర్ గౌడ్, పవన్ కుమార్, మోజేష్, రంగమోహన్, ధనలక్ష్మి, లక్ష్మీరాజ్యం, స్వప్న, దినేష్ తదితరులు ఉన్నార

గుంతల రోడ్డుతో అవస్థలు

- గుంతల్లో నిలిచిపోతున్న వర్షం నీరు
- రాజీవ్‌గృహకల్పలో కంపుకొడుతున్న రోడ్లు
- ఇబ్బంది పడుతున్న స్థానికులు, వాహనదారులు

నిజాంపేట, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట కార్పొరేషన్ రాజీవ్‌గృహకల్ప మొదలు కొని, సాయిబాబా ఆలయం వరకు రోడ్డంతా గుంతల మయంగా మారింది. చిన్న వర్షం వచ్చినా ఆ గుంతల్లో నీరు చేరి బురద మయంగా మారుతోంది. రోజుల తరబడి ఆ నీరు నిల్వ ఉండడం వల్ల దుర్వాసన రావడంతో పాటు దోమలు వృద్ధి చెందుతున్నాయని స్థానికులు చెప్తున్నారు. దోమల వల్ల డెంగీ, మలేరియా వంటి వ్యాధుల బారిన పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డును బాగు చేయించాలని గతంలో ప్రజాప్రతినిధులు, ప్రత్యేక అధికారుల పాలన నుంచి ఇప్పటి వరకు విజ్ఞప్తి చేస్తున్నా కార్పొరేషన్ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్డు గుంతల్లో వర్షం నీరు నిల్వ ఉండటం వల్ల దుర్వాసన రావడమే కాకుండా భారీ వాహనాలు వెళ్లినప్పుడు గుంతల్లోని మురుగునీరు వచ్చి పాదచారులపై పడుతోందని, రోడ్డు పక్కన ఉన్న ఇళ్లపై కూడా పడుతోందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రాజీవ్‌గృహకల్ప కాలనీలోని రోడ్డుకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.



రాజీవ్‌గృహకల్పలోని రోడ్డు గుంతల్లో చేరిన నీటిని చూపిస్తున్న కాలనీ వాసులు

రోడ్డు బాగు చేయించాలి



రాజీవ్‌గృహకల్ప అంబేడ్కర్ విగ్రహం నుంచి సాయిబాబా ఆలయం వరకు ఉన్న రోడ్డు గుంతలు ఏర్పడి అధ్వానంగా మారింది. గుంతల్లో వర్షపు నీరు, చెత్తాచెదరం చేరి దుర్వాసన వస్తోంది. నిల్వ నీటి కారణంగా దోమలు వృద్ధి చెంది స్థానికులు జ్వరాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు గుంతల్లో మట్టి పోయించి రోడ్డును బాగు చేయించాలని కోరుతున్నా.

- కమల్, రాజీవ్‌గృహకల్ప

మురుగునీరు ఇళ్లపై పడుతోంది



రాజీవ్ గృహకల్పలోని ప్రధాన రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో ఈ రోడ్డుపై రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నాం. గత 15, 20 రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో నీరు రోడ్డు గుంతల్లో చేరి మురుగుమయంగా మారింది. ఏదైనా భారీ వాహనం వస్తే చాలు ఆ గుంతల్లోని నీరు ఇళ్లపై పడుతోంది. ఇప్పటికైనా అధికారులు ఈ రోడ్డుకు మరమ్మతులు చేయించాలి.

- పర్వీజ్ బేగం, రాజీవ్‌గృహకల్ప

పద్మానగర్ ఫేజ్-2లో ధ్వసంమైన రోడ్డు

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూ ర్ సర్కిల్ పద్మానగర్ ఫేజ్-2 చివరి రోడ్డు చాక్లెట్ కంపెనీ మూల మలుపు వద్ద రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. మూల మలుపు కావడంతో వాహనాలు మలుపు తిరుగుతున్న సమయంలో రోడ్డు గుంతల వల్ల అదుపుతప్పి పడిపోతున్నాయని స్థానికులు చెప్తున్నారు. తక్షణం మరమ్మతులు చేపట్టే సిబ్బంది ఉన్నప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడం వారి పని తీరుకు అద్దం పడుతోందని స్థానికులు విమర్శిస్తున్నారు. అధికారులు స్పందించి పద్మానగర్ ఫేజ్-2 చివరి రోడ్డు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.



గుంతలు పడి అధ్వానంగా మారిన రోడ్డు



ప్రమాదాలకు కారణమవుతున్న మూల మలుపు

కైసర్‌నగర్‌లో ప్రమాదకరంగా మూల మలుపు

గాజులరామారం, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదకరంగా ఉన్న మూల మలుపులో భారీ వాహనాలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. గాజులరామారం డివిజన్‌లోని కైసర్‌నగర్ ప్రధాన రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ మలపు వద్ద ఇటీవల ద్విచక్ర వాహనదారుడిని టిప్పర్ ఢీకొట్టింది. గాయాలకు గురైన వాహనదారుడు ఆస్పత్రిలో చికిత్స పొందాడు. ఇక్కడ ఇలా అనేక ప్రమాదాలు జరిగినా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రమాదాలను సూచించే బోర్డును కూడా ఏర్పాటు చేయడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. అధికారులు స్పందించి మూలమలుపు వద్ద సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని కైసర్‌నగర్ వాసులు కోరుతున్నారు.

దంచి కొట్టింది..

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో ప్రజల ఇక్కట్లు



శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎడతెరిపి లేకుండా గురువారం వర్షం కురిసింది. ఉదయం నుంచి చిరుజల్లులతో ప్రారంభమైన వర్షం సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా కురిసింది. పాఠశాలల, కళాశాలు, కార్యాలయాల నుంచి ఇంటికి బయలుదేరే సమయంలో వర్షం దంచి కొట్టింది. దీంతో శేరిలింగంపల్లి తడిసి ముద్దాయింది. పలు కాలనీలోని అంతర్గత రహదారులపై వాన నీరు నిలువడంతో ప్రజలు ఒక్కింత ఇబ్బందులు పడ్డారు. వర్షానికి తోడు చల్లని గాలులు వీచడంతో వృద్ధులు ఇక్కట్లు పడ్డారు. పలు రహదారులు, ఫ్లైవంతెనలపై ట్రాఫిక్ జామ్ అయింది.

చందానగర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి)



చందానగర్, గచ్చిబౌలి, నల్లగండ్ల ఫ్లైవంతెనలపై నిలిచిన వాహనాలు





వర్షంతో ఇక్కట్లు పడుతున్న ప్రజలు



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు

ఇంజనీరింగ్ కళాశాలలో టెక్నికల్ స్కిల్లింగ్

హైదర్‌నగర్, సెప్టెంబరు11 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్‌లోని రిషి ఎంఎస్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశాలలో సోనాట సీఎస్ఆర్ టెక్నికల్ స్కిల్లింగ్ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో సోనాట ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లిమిటెడ్, సెన్‌ట్యూమ్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించే ఈ శిక్షణలో 390 గంటల ఉచిత శిక్షణలో డేటా అనలిటిక్స్, ఎంఎస్ డూనమిక్స్, సర్టిఫికేషన్లు, ప్లేస్‌మెంట్ కల్పిస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు సన, డా.అర్చన, లక్ష్మీ, జలందర్, రిషిగ్రూప్ కార్యదర్శి రాజశ్రీతో పాటు పలువురు పాల్గొన్నారు.

మాదాపూర్‌లో రూ.9.60 కోట్ల అభివృద్ధి పనులు

హైటెక్ సిటీ, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి) : మాదాపూర్ డివిజన్‌లో రూ.9.60 కోట్లతో అభివృద్ధి పనులు గురువారం పలు ప్రాంతాల్లో ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే అరెకపూడి గాంధీతో కలిసి కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ శంకుస్థాపనలు చేశారు.వాటిలో కాకతీయ హిల్స్ రోడ్డు, పార్క్ కాంపౌండ్ వాల్, అయ్యప్ప సొసైటీలో పైపులైన్ పనులకు, ఖానామెట్‌లో సీసీ రోడ్డు, పర్వత్ నగర్ నుంచి సిద్ది వినాయకనగర్ వరకు ఆర్సీసీ పైపులైన్ పనులు, చంద్రనాయక్ తండా రూ.54 లక్షలతో సీసీరోడ్డు, హైటెక్ సిటీ పర్వత్ నగర్ ఫ్లై ఓవర్ వరకు సీసీ రోడ్డు, మెటల్ చార్మినార్ నుంచి నాక్ గేటు వరకు రూ.81 లక్షలతో ఎంఎస్ గ్రిల్, ఖానామెట్ యశోద ఆసుపత్రి వద్ద ఆర్సీసీ పైపులైన్, పాలమూరు గ్రిల్ నుంచి పర్వతనగర్ జంక్షన్ వరకు రూ.198 లక్షలతో ఆర్సీసీ పైపులైన్, అయ్యప్ప సొసైటీ రోడ్డు నంబరు 24 లో సీసీ రోడ్డు నిర్మించనున్నారు. మొత్తం రూ.9 కోట్ల 60 లక్షల 10 వేలతో అభివృద్ధి పనులు చేయనున్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్



సీసీ, బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు

నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి : ఎమ్మెల్యే

మియాపూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల్లో ఎలాంటి రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలో రూ.19.27 కోట్లతో మంజీర పైప్‌లైన్ రోడ్డు నుంచి హఫీజ్‌పేట్ ఫ్లైఓవర్ వరకు, బీటీ రోడ్డు, జనప్రియ కాలనీలో సీసీ రోడ్డు, ఓపెన్ జిమ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి రూ.1,650 కోట్ల నిధులు మంజూరు చేశారని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు.

డిప్లమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

రాయదుర్గం,సెప్టెంబరు11 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని ఫుట్‌వేర్ డిజైన్, డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ (ఎఫ్‌డీడీఐ) 2025-26 విద్యా సంవత్సరం కోసం ఏడాది డిప్లమా కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తుంది. ఈ డిప్లమా కోర్సులు ఫుట్‌వేర్ టెక్నాలజీ, ఫ్యాషన్ డిజైన్, రిటైల్ డిజిటల్ ఫ్యాషన్ వ్యాపారం, లెదర్ యాక్సెసరీస్, బ్యాగ్ డెవలప్‌మెంట్ రంగాల్లో ఉపాధిని పెంపొందించడానికి దోహదపడతాయని ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు తెలిపారు. దరఖాస్తులు ఈనెల 26నుంచి అక్టోబరు 1వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 9440471336, 99667 55563 సంప్రదించాలని తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సభ్యులతో కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్, తదితరులు

ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతోనే సమాజ భవిష్యత్

చందానగర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ఆవిష్కరణ శక్తి.. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతోనే సమాజ భవిష్యత్ నిర్మితమౌతుందని పలువురు వ్యక్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం వేడుక చందానగర్ ఎస్.ఎన్ రెడ్డి గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్‌గౌడ్, అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ చల్ల నర్సింహారెడ్డి, రంగారెడ్డి జిల్లా బీసీ కమిటీ ఛైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ ఛైర్మన్ జెరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ సమన్వయ కర్త మూగల రఘునందన్‌రెడ్డి, శేరిలింగంపల్లి మండల ఎంఈఓ వెంకటయ్య,బీస్మాట్ రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి,బీ స్మాట్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, జనరల్ సెక్రటరీ భరత్‌కుమార్, కోశాధికారి మీనందర్‌రావు, కార్యవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

చందానగర్, సెప్టెంబరు11 (ఆంధ్రజ్యోతి): హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మెగా రక్తదాన శిబిరంను హుడా కాలనీలోని హోప్ ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ కొండ విజయ్‌కుమార్ తెలిపారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం ఎంతో ఉపయోగపడుతుంని, వారి ప్రాణాలను కాపాడటానికి రక్తదాతలు కావాలని ఆయన సూచించారు.



కాంక్రీట్ షెడ్‌ను ప్రారంభిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

స్కూల్‌లో కాంక్రీట్ షెడ్ ఏర్పాటు

మియాపూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని ఎంపీపీ స్కూల్‌లో విద్యార్థుల కోసం కాంక్రీటు షెడ్‌ను హైదరాబాద్ జూబ్లీహిల్స్ లయన్స్ క్లబ్ సహకారంతో నిర్మించారు. గురువారం ఈ షెడ్‌ను లయన్స్ జిల్లా గవర్నర్ 320డి లయన్ అమర్‌నాథ్ రావు ప్రారంభించారు. ఈ నిర్మాణానికి లయన్ గిరిజారెడ్డి, డా.పి.సీత, జయశ్రీ మూర్తి, జ్వాల వైష్ణవి, మండవ శిల్పలు విరాళాలు అందించారు. కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షురాలు లయన్ కోనేరు రామసుందరి, కార్యదర్శి లయన్ రిందా దేవి,హెడ్ మాస్టర్ మోహన్ రావు సమన్వయం చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో నరసింహరాజు, రామమోహనర్ సౌభాగ్య, మర్రి ప్రవీణ్, ఈ.వి. రామణ ఆర్.ఎస్. తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం నిర్మించిన ఈ షెడ్, విద్యాభివృద్ధి పట్ల లయన్స్ క్లబ్ చూపుతున్న అంకితభావానికి నిదర్శనమని నిర్వాహకులు తెలిపారు.



గచ్చిబౌలి మనూలో గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో హిందీ దివస్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మనూ వీసీ ప్రొఫెసర్ ఐనుల్ హసన్, రిజిస్ట్రార్ ఇష్తాక్ అహ్మద్, ప్రొఫెసర్ సయ్యద్ నజ్ముల్ హసన్ తదితరులు.

\- హైదరాబాద్ సిటీ, (ఆంధ్రజ్యోతి)

కాలనీల్లో చెత్త కన్పించొద్దు: ఉప కమిషనర్ శశిరేఖ



సమావేశంలో మాట్లాడుతున్న ఉప కమిషనర్ శశిరేఖ

చందానగర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కాలనీలో చెత్తచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని చందానగర్ మున్సిపల్ సర్కిల్ - 21 ఉప కమిషనర్ శశిరేఖ అన్నారు. శానిటేషన్ విభాగంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుత సమయంలో శానిటేషన్ విభాగం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కొందరు విధులపై అశ్రద్ధ చూపుతున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇండ్లలోని చెత్తను తడి, పొడిగా చెత్తచెదారంను వేర్వేరు చేసి స్వచ్ఛ ఆటో కార్మికులకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై, కాలనీల్లో చెత్తచెదారం లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో శానిటేషన్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఎస్ఆర్‌పీలు, ఎస్ఎఫ్‌పీలు తదితరులు ఉన్నారు.

ట్రేడ్ లైసెన్స్‌లపై దృష్టి సారించాలి

చందానగర్ సర్కిల్ పరిధిలోని ట్రేడ్ లైసెన్స్‌లపై ప్రత్యేక దృష్టి సారించి వ్యాపారస్తులందరూ లైసెన్స్‌లు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని చందానగర్ మున్సిపల్ సర్కిల్-21 ఉపకమిషనర్ శశిరేఖ అన్నారు. రెవెన్యూ విభాగంపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలో ట్రేడ్ లైసెన్స్‌ల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీలతో పాటు అధికారులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రంలో 1200 మంది ఓటర్లు ఉండేలా జాబితా

- శేరిలింగంపల్లిలో అదనంగా 120 పోలింగ్ బూత్‌లు
- రాజకీయ పార్టీల సమావేశంలో డీసీ ప్రశాంతి వెల్లడి



రాజకీయ పార్టీ నాయకులతో మాట్లాడుతున్న డీసీ ప్రశాంతి

గచ్చిబౌలి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు 1200వరకు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని దీంతో అదనంగా మరో 120 పోలింగ్ కేంద్రాలు కొత్తగా ఏర్పా టవుతున్నాయని శేరిలింగంపల్లి ఉప కమిషనర్ ప్రశాంతి అన్నారు. గురువారం నియోజకవర్గంలోని అన్ని పార్టీల నాయకులతో తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి బూత్‌లో 1200 ఓటర్లు ఉంటారని తెలిపారు. ఓటర్లు తక్కువగా ఉన్న బూత్‌లో పక్క బూత్ ఓటర్లను చేర్చడం జరుగుతుందన్నారు. అన్ని రాజకీయ పార్టీల సహకారంతో పెరుగుతున్న బూత్‌లకు సహకరించాలన్నారు. కొత్తబూత్‌లల్లో అన్ని రకాల వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. అదనంగా పోలింగ్ సిబ్బంది, బూత్‌లెవల్ ఆఫీసర్ల నియామకాలు జరుగుతాయని తెలిపారు. ఇంటింటి సర్వే మళ్లీ నిర్వహించి ఓటర్ల నిర్ధారణ చేపట్టనున్నట్లు వివరించారు. బీఆర్ఎస్ నాయకుడు మల్లారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో దొంగ ఓట్లు చాలా ఉన్నాయని, సర్వే నిర్వహించి వాటిని తొలగించాలని కోరారు. అందుకు స్పందించిన డీసీ ఇంటింటి సర్వే నిర్వహించి నిజమైన ఓటర్లను గుర్తిస్తామని తెలిపారు.

గ్రూప్-1 అభ్యర్థులకు న్యాయం చేయాలి



కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ వద్ద బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ నాయకులు

హైదర్‌నగర్, సెప్టెంబరు11 (ఆంధ్రజ్యోతి): గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందుకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని జెఎన్‌టీయూ యూనివర్సిటీ మెయిన్‌గేటు వద్ద గురువారం బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు కార్యక్రమానికి హాజరై బీఆర్ఎస్వీ నాయకులకు సంఘీభావం తెలిపారు. సమాచారం అందుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు వర్సిటీ వద్దకు చేరుకుని ఆందోళన చేస్తున్న నాయకులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

ఈ సందర్భంగా ఎర్రబెల్లి సతీష్‌రావు మాట్లాడుతూ, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రశ్నించే వారిని అరెస్టు చేయడం కాదు.. ముందు జీవో 29ను రద్దు చేసి, జీవో 55ను అమలు చేయాలన్నారు. టీజీపీఎస్సీ ఛైర్మన్, కమిషనర్ అధికారులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తూనే ఉంటామన్నారు.

గుడిలో చోరీ, వెండి కిరీటం తస్కరణ

అల్లాపూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని తులసి నగర్ శ్రీ కనకదుర్గ పోచమ్మ సమేత హనుమాన్ ఆలయంలో బుధవారం అర్ధరాత్రి దాటాక (తెల్లవారితే గురువారం) చోరీ జరిగింది. అల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటనలో స్థానికులు, పోలీసులు, ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ప్రకారం.. ఆలయ పూజారి గట్టు రంగాచార్యులు బుధవారం రాత్రి 7.30కు తన పూజాది విధులు నిర్వహించుకుని గుడికి తాళం వేసి ఇంటికెళ్లారు. మరుసటి రోజు గురువారం ఉదయం గుడి తెరచి చూడగా ఆలయంలోని ఆంజనేయ స్వామి వెండి కిరీటం (దాదాపు 250 గ్రాముల బరువు) రెండు రాగి శఠగోపురాలు (200 గ్రాముల బరువు గలవి) కనిపించలేదని, తాను గుడి తలుపులు మూసి ఇంటికి వెళ్లిన తరువాత గుర్తు తెలియని వ్యక్తులెవరో గుడిలోకి ప్రవేశించి ఆభరణాలు, వస్తువులు దొంగిలించారని ఫిర్యాదు చేశారు. ఆలయ ప్రాంగణం సమీపంలోని సీసీటీవి ఫుటేజీ చూడగా బుధవారం అర్ధరాత్రి ఓ వ్యక్తి ఆలయంలోకి ప్రవేశించినట్లు గుర్తించారు. పూజారి ఫిర్యాదు మేరకు అల్లాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారని సీఐ.వెంకటరెడ్డి తెలిపారు.

క్యాబ్ డ్రైవర్ కోసం గాలింపు

బాలానగర్, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): బుధవారం రూ. 25లక్షల సీటీ యూనియన్ బ్యాంకు డబ్బుతో ఉడాయించిన క్యాబ్ డ్రైవర్ కోసం పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుడిని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. బ్యాంకు డబ్బు పెట్టెతో పారిపోయిన క్యాబ్ డ్రైవర్ సిటీలోనే ఉండవచ్చునని ఆ కోణంలో వేట ప్రారంభించారు. త్వరలో నిందితుడిని పట్టుకుని డబ్బు స్వాధీనం చేసుకుంటామని పోలీసులు సిటీ యూనియన్ బ్యాంకు అధికారులకు హామీ ఇచ్చిన నేపథ్యంతో సీసీఎస్, ఎస్వోటీ, క్రైం పోలీసులు గాలిస్తున్నట్లు సమాచారం.

వర్షపు నీటి కాలువ పనులు ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): వర్షపు నీరు సజావుగా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బాలాజీనగర్ డివిజన్ పరిధి కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-2లో ఈడబ్ల్యూఎస్ గృహాల వద్ద రూ.67లక్షల వ్యయంతో చేపట్టనున్న వరద నీటి కాలువ పనులకు గురువారం కార్పొరేటర్ పగుడాల శిరీషతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.